రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 257 సోమవారం 29-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


## భారత్ వంటి దేశాలు మాతో మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్త: అమెరికా మంత్రి వార్నింగ్

- అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హొవార్డ్ లుట్నిక్ సంచలన వ్యాఖ్యలు
- అమెరికా మార్కెట్‌ను భారత్ దుర్వినియోగం చేస్తోందని ఆరోపణ



2లో

## ఆట మైదానంలో 'ఆపరేషన్ సిందూర్'... ఇక్కడ కూడా మనదే గెలుపు: టీమిండియా



ఆసియా కప్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై భారత క్రికెట్ జట్టు సాధించిన విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనదైన శైలిలో స్పందించారు. టీమిండియా ఆటగాళ్లకు అభినందనలు తెలుపుతూ ఆయన చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తన అభినందన సందేశంలో 'ఆపరేషన్ సిందూర్' అనే పదాన్ని ప్రయోగించడం విశేషం.క్రీడా మైదానంలో భారత జట్టు చూపిన అద్భుత ప్రదర్శనను ప్రశంసిస్తూ ప్రధాని మోదీ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

## ప్రపంచంలో సగానికి పైగా సమస్యలు వృద్ధ నేతల వల్లే..



మరణ భయంతో వృద్ధ నేతలు అధికారాన్ని పట్టుకుని వేలాడుతుండటం వల్లనే ప్రపంచంలో సగానికి పైగా సమస్యలు తలెత్తుతున్నాయని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పేర్కొన్నారు. లండన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో ఒబామా మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై పరోక్షంగా సెటైర్లు విసిరారు. పిరమిడ్లతో పాటు ప్రతి దానిపై తమ పేరు ఉండాలని ఈ వృద్ధ నేతలు భావిస్తుంటారని, ఇదే సమస్యలకు దారితీస్తుందని చెప్పారు.అధికారంతో పాటు వారు దేనినీ వదులుకోరని ఒబామా వ్యాఖ్యానించారు. మరోవైపు, పారాసెటమాల్ వాడకంపై ఇటీవల ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఒబామా తప్పుబట్టారు. గర్భిణిలు పారాసెటమాల్ వాడితే వారి గర్భంలో పెరుగుతున్న శిశువులు ఆటిజానికి గురవుతారని ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం విదితమే.



2లో

## పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా..: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ఫ్యూచర్ సిటి పై కొందరూ కావాలనే రాజకీయం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇక్కడ భూములు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణమని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఖీజణూ%) భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం ఇవాళ (ఆదివారం) జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారని నొక్కిచెప్పారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, %ూ==% వచ్చాయని గుర్తుచేశారు. గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పుకొచ్చారు. ఇంకెన్నాళ్లు విదేశాల గురించి మాట్లాడుకుంటాం..? అని ప్రశ్నించారు. పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.'మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడు. ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగింది. గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.'రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా

మిగతా 2లో

ఆసియా కప్ ఫైనల్లో అజేయ భారత్ జయభేరి మోగించింది. ఊహించిన దానికంటే ఉత్కంఠగాసాగిన టైటిల్ పోరులో తిలక్ వర్మ (69 నాటౌట్)వీరోచిత పోరాటంతో ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. . 41 ఏళ్ల తర్వాత చిరకాల ప్రత్యర్థులు తలపడిన టైటిల్ పోరు అసలైన క్రికెట్ మజాను అభిమానులకు అందించింది. మునివేళ్లపై నిలబెడుతూ సాగిన పోరులో భారత్. తిలక్ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. సంజూ శాంసన్ (24), శివం దూబే(33)లతో అర్ధ సెంచరీ భాగస్వామ్యులు నెలకొల్పిన తిలక్.. రవూఫ్ వేసిన చివరి ఓవర్లో సిక్సర్‌తో విజయాన్ని ఖాయం చేశాడు. ఒకే రన్ అవసరంకాగా.. రింకూ సింగ్(4 నాటౌట్) బౌండరీ బాదడంతో తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచింది.

# టీమిండియాదే ఆసియా కప్




## సిటీకి మెట్రోను ముంచేసి ఫ్యూచర్ సిటీని కడతాడట.. సీఎం రేవంత్ పై కేటీఆర్ సెటైర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లతో విరుచుకుపడ్డారు. 'ఇప్పుడున్న సిటీకి మెట్రోను ముంచేసి ఫ్యూచర్ సిటీ కడతాడట' అంటూ ఆయన ఎద్దేవా చేశారు. సిటీకి మెట్రోను

మిగతా 2లో

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి.. అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు



బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి అని ఆర్టీసీ అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. %రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి.. అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు

హైదరాబాద్ : బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి అని ఆర్టీసీ అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.సద్దుల బతుకమ్మ, దసరా పండుగ

## న్యాయస్థానం మెట్లెక్కిన విజయ్ పార్టీ



- కరూర్ లో విజయ్ సభలో తొక్కిసలాట.. 40కి చేరిన మృతుల సంఖ్య
- ఘటనపై స్వతంత్ర, పారదర్శక విచారణ కోరుతూ మద్రాస్ హైకోర్టులో టీవీకే పిటిషన్
- సోమవారం మధ్యాహ్నం మదురై బెంచ్ లో అత్యవసర విచారణ

తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ నిర్వహించిన రాజకీయ సభలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటన తీవ్ర రాజకీయ, న్యాయపరమైన మలుపు తీసుకుంది. 40 మంది ప్రాణాలు బలిగొన్న ఈ విషాదంపై స్వతంత్ర, పారదర్శక విచారణ జరిపించాలని కోరుతూ స్వయంగా విజయ్

మిగతా 2లో

దిన పత్రిక తొలి సమయం



# పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా..: సీఎం రేవంత్‌రెడ్డి

ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తాం. ప్రపంచంలో ఎవరూ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతా. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబుకు సూచన చేస్తున్నాను. 2026 డిసెంబర్‌లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు..తనకు పదేళ్లు సమయం ఇస్తే, ప్రపంచ ప్రఖ్యాత నగరం న్యూయార్క్‌ను మించిపోయేలా తెలంగాణలో ఒక అద్భుతమైన నగరాన్ని నిర్మించి చూపిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై కొందరు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించిన ఆయన, ఈ బృహత్తర ప్రాజెక్ట్ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, రాష్ట్ర భవిష్యత్ తరాల ఉజ్వల భవిష్యత్తు కోసమేనని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఆదివారం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "విదేశాలకు వెళ్లి వచ్చిన ప్రతి ఒక్కరూ న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ నగరాల గొప్పదనం గురించి చెబుతుంటారు. మనం ఇంకెన్నాళ్లు ఆ నగరాల గురించి మాట్లాడుకుంటూ ఉండిపోవాలి? అలాంటి ప్రపంచ స్థాయి నగరాన్ని మన తెలంగాణలో ఎందుకు నిర్మించుకోలేం?" అని ప్రశ్నించారు. ప్రజలు తనకు అవకాశం ఇస్తే, పదేళ్లలోనే ఆ కల సాకారం చేసి చూపిస్తానని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మరో 70 ఏళ్ల తర్వాత కూడా ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై వస్తున్న విమర్శలపైనా ఆయన స్పందించారు. "కొందరు ఈ ప్రాజెక్టును నా వ్యక్తిగత ఆస్తుల కోసం చేస్తున్నానని అనవసర ఆరోపణలు చేస్తున్నారు. ఇది అవాస్తవం. ఇది నా కోసం కాదు, మన పిల్లల భవిష్యత్తు కోసం నిర్మిస్తున్న నగరం" అని ఆయన గట్టిగా చెప్పారు. గతంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర రెడ్డి లాంటి నాయకులు దూరదృష్టితో ఆలోచించడం వల్లే ఈరోజు తెలంగాణలో హైటెక్ సిటీ, శంషాబాద్ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. గత పాలకుల నుంచి మంచిని స్వీకరించి ముందుకు సాగాలన్నదే తన విధానమని తెలిపారు. ఈ ఫ్యూచర్ సిటీలో బుల్లెట్ రైళ్లు, అత్యాధునిక రవాణా వ్యవస్థలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, ప్రపంచ స్థాయి విద్యా, వైద్య సంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానికంగా వేలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం విజయవంతం కావడానికి స్థానిక ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏదైనా ఒక మంచి పనికి శ్రీకారం చుట్టినప్పుడు విమర్శలు రావడం సర్వసాధారణమని, వాటిని పట్టించుకోకుండా లక్ష్యం వైపు సాగినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

హైదరాబాద్ నగరంలోని చెరువుల పరిరక్షణ కోసం 'హైడ్రా' (హైదరాబాద్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ అథారిటీ) ఏర్పాటు ఆలోచన చేసినప్పుడు కూడా తనపై ప్రారంభంలో విమర్శలు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని, అంబర్‌పేటలో సుదీర్ఘకాలం కబ్జాలకు గురై కనుమరుగైన బతుకమ్మకుంటను పునరుద్ధరించిన తర్వాత ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. ఒకప్పుడు ఆనవాళ్లు కూడా లేకుండా పోయిన బతుకమ్మకుంటను తిరిగి పునరుద్ధరించడం ఒక గొప్ప మైలురాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రూ.7.15 కోట్ల వ్యయంతో 14.16 ఎకరాల విస్తీర్ణంలో హైడ్రా చేపట్టిన పనులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి బతుకమ్మలతో హాజరైన స్థానిక మహిళలు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైడ్రా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని సీఎం ఆవిష్కరించారు.

మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల నగరంలో అకస్మాత్తుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌లో కేవలం 2 సెంటీమీటర్ల వర్షం పడితేనే నగరం అస్తవ్యస్తంగా మారుతోంది. దీనికి ప్రధాన కారణం చెరువులు, నాలాలు కబ్జాకు గురికావడమే. ఒకప్పుడు హైదరాబాద్‌కు చెరువులు, మూసీ నది గొప్ప వరం. కానీ ఆక్రమణల వల్ల మూసీ అంటే మురికికూపం అనేలా తయారైంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరద నీటిని నియంత్రించడానికి సమగ్ర ప్రణాళికలు అవసరమని, నగరంలోని సహజ వనరులను కాపాడుకోవడం ద్వారానే హైదరాబాద్ భవిష్యత్తు స్థిరంగా ఉంటుందని స్పష్టం చేశారు. బతుకమ్మకుంట పునరుద్ధరణ స్ఫూర్తితో నగరంలోని మిగతా చెరువులను కూడా కాపాడుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# టీమిండియాదే ఆసియా కప్

ఆసియా కప్ ఫైనల్లో అజేయ భారత్ జయభేరి మోగించింది. ఊహించిన దానికంటే ఉత్కంఠగాసాగిన టైటిల్ పోరులో తిలక్ వర్మ (69 నాటౌట్)వీరోచిత పోరాటంతో ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 41 ఏళ్ల తర్వాత చిరకాల ప్రత్యర్థులు తలపడిన టైటిల్ పోరు అసలైన క్రికెట్ మజాను అభిమానులకు అందించింది. మునివేళ్లపై నిలబెడుతూ సాగిన పోరులో భారత్. తిలక్ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. సంజూ శాంసన్ (24), శివం దూబే(33)లతో అర్ధ సెంచరీ భాగస్వామ్యాలు నెలకొల్పిన తిలక్.. రవుఫ్ వేసిన చివరి ఓవర్లో సిక్సర్‌తో విజయాన్ని ఖాయం చేశాడు. ఒకే రన్ అవసరంకాగా.. రింకూ సింగ్(4 నాటౌట్) బౌండరీ బాదడంతో తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచింది. %లీగ్ దశ సూపర్ 4లో అలవోకగా నెగ్గిన టీమిండియాకు ఫైనల్లో పాకిస్థాన్ నుంచి గట్టిపోటీ ఎదురైంది. ఛేదనలో టోర్నీ ఆసాంతం అదరగొట్టిన అభిషేక్ శర్మ(5) ఫైనల్లో ఉసూరుమనిపించాడు. పెద్ద షాట్లతో విరుచుకుపడాలనుకున్న అభిని పాక్ పేసర్ ఫహీం స్లో డెలివరీతో బోల్తాకొట్టించాడు. ఆ కాసేపటకే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(1) లాంగాఫ్‌లో షాట్‌కు యత్నించి సల్మాన్ అఘా చేతికి దొరికాడు. దాంతో..2.3 ఓవర్లలో 10 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. సమోచితంగా ఆడాల్సిన ఓపెనర్ శుభ్‌మన్ గిల్(5 నాటౌట్) సైతం ఫహీం ఓవర్లోనే రవుఫ్ చేతికి దొరికాడు.. అయినా సరే తిలక్ వర్మ (1నాటౌట్) ఒత్తిడిలోనమా కీలక ఇన్నింగ్స్




ఆడాడు. నాలుగో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సంజూ శాంసన్(24) ఔటయ్యాడు. అబ్రార్ ఓవర్లో బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా సంజూ ఆడిన బంతిని ఫఖర్ చక్కగా అందుకున్నాడు. దాంతో.. 57 పరుగుల విలువైన భాగస్వామ్యానికి తెరపడింది.సంజూ శాంసన్(24)తో కలిసి 44 బంతుల్లో 50 రన్స్ జోడించాడు. అబ్రార్ ఓవర్లో తిలక్, ఆయూబ్ ఓవర్లో చెరొక సిక్సర్ బాదిన ఈ ఇద్దరూ జట్టు స్కోర్ 70 దాటించారు. రన్‌రేటు పెరుగుతున్నందున పెద్ద షాట్‌కు యత్నించిన సంజూ వెనుదిరిగాడు. ఇంకా విజయానికి 46 బంతుల్లో 70 రన్స్ కావాలి. రవుఫ్ వేసిన 15వ ఓవర్లో.. దూబే బౌండరీ బాదగా చివరి బంతిని తిలక్ స్టాండ్స్‌లోకి పంపగా జట్టు స్కోర్ వందకు చేరింది. రవుఫ్ వేసిన 18వ ఓవర్లో శివం దూబే(33) సిక్సర్‌తో సమీకరణం 12 బంతులకు 17 రన్స్‌గా మారింది. ఫహీం మూడు బంతులకు మూడు రన్స్ రాగా.. నాలుగో బంతిని బౌండరీకి పంపాడు దూబే.. చివరి బంతికి ఔటయ్యాడు. చివరి ఓవర్లో 10 రన్స్ అవసరమవ్వగా.. తిలక్ సిక్సర్‌తో జట్టును విజయానికి చేరువ చేశాడు. రింకూ సింగ్ బౌండరీ కొట్టడంతో రెండు బంతులు మిగిలి ఉండగానే 5 వికెట్ల విజయంతో విజేతగా నిలిచింది టీమిండియా.

## సిటీకి మెట్రోను ముంచేసి ఫ్యూచర్ సిటీని కడతాడట.. సీఎం రేవంత్ పై కేటీఆర్ సెటైర్

రద్దు చేసి ఫ్యూచర్ సిటీకి మెట్రో ప్రణాళిక వేయడంలోనే రేవంత్ రెడ్డి చావు తెలివితేటలు బయటపడ్డాయని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని రేవంత్ రెడ్డి సొంత పార్టీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాసాలు రాస్తున్నాడని కేటీఆర్ గుర్తుచేశారు. అధికార పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే.. 'మా ముఖ్యమంత్రి నిధులు ఇవ్వడంలేదని వరల్డ్ బ్యాంకుకు లేఖలు రాస్తున్నాడు' అని, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంత అధ్వాన్నంగా ఉందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల రూపంలో ప్రజలకు మంచి అవకాశం దొరికిందని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేసేందుకు బాకీ కార్డులను ప్రజలకు అందజేస్తున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాటలు వింటుంటే నవ్వొస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మంత్రులు తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందో లేదో అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అచ్చంపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనగర్జన సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. అచ్చంపేట నుంచి జైత్రయాత్ర మొదలుపెడుతున్నామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. గతంలోనే తాము ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంపును అడ్డుకున్నామని గుర్తు చేశారు. మళ్లీ పెంపునకు కర్ణాటక ప్రభుత్వం చర్యలు చేపడితే నల్లమల పులిబిడ్డగా చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తారో చూడాలని ఎద్దేవా చేశారు. గతంలో ఆర్డినెన్స్‌పై గట్టిగా హెచ్చరించిన పులి మాజీ సీఎం కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఆల్మట్టిని అడ్డుకునే దమ్ముంటే రాహుల్ గాంధీతో చెప్పి కర్ణాటక సీఎంను పిలిపించి ఎత్తును అడ్డుకోవాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి నల్లమల పులికాదు.. నల్లమల నక్క.. అని విమర్శించారు. పెంచుతామన్న పెన్షన్లు, మహిళలకు ఇస్తామన్న రెండున్నరవేలకు మొండిచేయి చూపారని ఆరోపించారు. కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికీ పంపిణీ చేసి ప్రభుత్వ తీరును ఎండగడతామని ధీమా వ్యక్తం చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద లక్ష రూపాయలతోపాటు తులం బంగారం ఏమయ్యిందని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రంగా మారుతుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మోసపోతే గోస పడతామని కేసీఆర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు యూరియా విషయంలో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. సన్నవడ్లకు బోనస్ అనేది బోగస్ అయ్యిందని విమర్శించారు. అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి తాము శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు చేయటానికి రేవంత్ రెడ్డికి చేతకావటం లేదని ఆరోపించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే పనులు చేపట్టడం లేదని విమర్శించారు. రాహుల్ గాంధీకి భయపడి ఆల్మట్టిపై రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని మండిపడ్డారు.

రాష్ట్రానికి పెద్ద మనిషి అయిన సీఎం రేవంత్ రెడ్డి తమకు అప్పు పుట్టడం లేదని చెప్పటం సిగ్గుచేటని కేటీఆర్ విమర్శించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. త్వరలో అచ్చంపేటకు మంచి నాయకుడిని నియమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సభకు మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామారెడ్డి, నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు విజయుడు, ఇన్ ఛార్జ్ మర్రి జనార్దన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు హాజరయ్యారు..

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి.. అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు

సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలని, అక్కడ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలతో పాటు ఉన్నతాధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ.. 97 డిపోలు 340 బస్ స్టేషన్లు సమన్వయం చేసుకొని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు. దసరా నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను టీజీఎస్‌ఆర్టీసీ నడుపుతున్నట్లు మంత్రి దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ శనివారం నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచామని అధికారులు వివరించారు.

## ఇక్కడ ఎవరున్నారో ఆ మౌలానా మరిచిపోయినట్లున్నారు: యోగి ఆదిత్యనాథ్

ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో పోలీసులు, స్థానికుల మధ్య జరిగిన హింసాత్మక ఘటనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. వ్యవస్థను ఎవరు అడ్డుకున్నా తమ ప్రభుత్వం అమలు చేసే శిక్ష కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. శనివారం జరిగిన 'వికసిత్ యూపీ' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఐ లవ్ మహమ్మద్" ప్రచారానికి మద్దతుగా నిరసనకు పిలుపునిచ్చిన ఇత్తెహాద్ ఎ మిల్లత్ కౌన్సిల్ చీఫ్ మతాధికారి తౌకీర్ రజా ఖాన్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. "నిన్న, ఒక మౌలానా రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నారో మరిచినట్లున్నారు. ఈ వ్యవస్థను ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆపేస్తానని అనుకుంటున్నారేమో. కానీ మేం ఒక విషయం స్పష్టంగా చెప్పదలుచుకున్నాం. రోడ్ల దిగ్బంధం కావొచ్చు, కర్ఫ్యూ కావొచ్చు, అల్లర్లకు పాల్పడే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకునేలా మేం గట్టిగా గుణపాఠం చెప్పి తీరుతాం" అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. రాష్ట్రంలో 2017కు ముందు వ్యవస్థను నిలిపివేసే పరిస్థితి ఉండేదని, కానీ ఆ తర్వాత ఒక్క కర్ఫ్యూని కూడా తాము అనుమతించడం లేదని స్పష్టం చేశారు. అప్పటి నుంచే ఉత్తరప్రదేశ్ అభివృద్ధి కథ మొదలైందని అన్నారు.

కాగా, పోలీసులు తౌకీర్‌ను అదుపులోకి తీసుకుని కస్టడీకి తరలించారు. "తౌకీర్ రజాను అదుపులోకి తీసుకున్నాం. చట్టపరమైన చర్యలు కొనసాగుతాయి. అంతా ప్రశాంతంగానే ఉంది. పరిస్థితి నియంత్రణలో ఉంది" అని బరేలీ ఎస్ఎస్పీ అనురాగ్ ఆర్య మీడియాకు తెలిపారు.

## భారత్ వంటి దేశాలు మాతో మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్త: అమెరికా మంత్రి వార్నింగ్

**అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హొవార్డ్ లుట్నిక్ సంచలన వ్యాఖ్యలు**

**అమెరికా మార్కెట్‌ను భారత్ దుర్వినియోగం చేస్తోందని ఆరోపణ**

**రష్యా నుంచి చమురు కొనుగోలుపై తీవ్ర అభ్యంతరం**

**విధానాలు మార్చుకోకపోతే పరిణామాలు తప్పవని వార్నింగ్**

**ట్రంప్ అధికారంలోకి వస్తే వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగే సూచనలు**

అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ భారత్‌ను ఉద్దేశించి తీవ్రమైన హెచ్చరికలు



చేశారు. "మా గురించి మాట్లాడేటప్పుడు భారత్, బ్రెజిల్ వంటి దేశాలు చాలా జాగ్రత్తగా ఉండాలి" అని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకునేలా ఉన్నాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లుట్నిక్, అమెరికా మార్కెట్‌ను భారత్ తన స్వప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఆరోపించారు. "భారత్ వెంటనే తన మార్కెట్లను పూర్తిగా అందుబాటులో ఉంచాలి. అమెరికా ప్రయోజనాలకు నష్టం కలిగించే విధానాలను తక్షణమే విరమించుకోవాలి. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ఆయన హెచ్చరించారు. స్విట్జర్లాండ్, బ్రెజిల్‌తో పాటు భారత్‌ను కూడా అమెరికా 'సరిచేయాల్సిన' దేశాల జాబితాలో చేర్చడం గమనార్హం. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత భారత్.. రష్యా నుంచి రాయితీపై ముడి చమురు దిగుమతులను భారీగా పెంచడాన్ని కూడా లుట్నిక్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది అమెరికా విధానాలకు పూర్తిగా విరుద్ధమని ఆయన అన్నారు. ఇప్పటికైనా భారత్ ఎవరి పక్షాన నిలబడాలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో వాణిజ్య ఒప్పందాలపై దాని ప్రభావం పడుతుందని పరోక్షంగా సూచించారు.

లుట్నిక్ వ్యాఖ్యలు ట్రంప్ అనుసరించే 'అమెరికా ఫస్ట్' విధానాలకు అద్దం పడుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఇంకా అధికారికంగా స్పందించలేదు.

## న్యాయస్థానం మెట్లెక్కిన విజయ్ పార్టీ పార్టీయే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించడం గమనార్హం.

ఈ ఘటనపై తమ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం మధ్యాహ్నం 2:15 గంటలకు మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం అత్యవసరంగా విచారించనుందని టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ సి.టి.ఆర్. నిర్మల్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ జస్టిస్ ఎం. దండపాణి నివాసంలో తమ న్యాయవాదుల బృందం అత్యవసరంగా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు ఆయన వివరించారు. జనసందోహం నిర్వహణ, భద్రతా ఏర్పాట్లలో జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు స్వతంత్ర విచారణ అవసరమని కోర్టుకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. శనివారం సాయంత్రం కరూర్ లోని వేలుసామిపురంలో జరిగిన ఈ బహిరంగ సభలో తొక్కిసలాట చోటుచేసుకుంది. విజయ్ ప్రసంగాన్ని వినేందుకు వేలాదిగా జనం ఉదయం నుంచే తీవ్రమైన ఎండలో వేచి ఉన్నారు. అయితే, సరైన ఆహారం, నీరు, వైద్య సదుపాయాలు లేకపోవడం, విజయ్ రాక ఆలస్యం కావడంతో జనం ఒక్కసారిగా వేదిక వద్దకు చొచ్చుకురావడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇరుకైన దారుల్లో తొక్కిసలాట జరిగి ఊపిరాడక, కాళ్ల కిందపడి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 9 మంది చిన్నారులు, అధికశాతం మహిళలు ఉన్నారు. మరో 60 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, రిటైర్డ్ జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్‌తో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున పరిహారం ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేత, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి ఇది ప్రభుత్వ భద్రతా వైఫల్యం వల్లే జరిగిందని, ఇది మానవ తప్పిదమని తీవ్రంగా ఆరోపించారు. మృతుల సంఖ్య పెరుగుతుండటం, ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, న్యాయస్థానం జోక్యంతో ఈ ఘటనపై రాబోయే రోజుల్లో రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## పోలీస్ కొత్త బాస్... నేరస్తుల గుండెల్లో రైళ్లు..

**వరంగల్ యాసిడ్ దాడి నుంచి...**


**షాద్ నగర్ దిశా ఎన్‌కౌంటర్ వరకు..**

**సజ్జనార్ సంచలన ట్రాక్ రికార్డ్ ఇదే.**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో భారీగా బదిలీలు చేసింది. ఇందులో భాగంగాసజ్జనార్ హైదరాబాద్ కమిషనర్ లను నియమించింది. పోలీస్ డిపార్ట్మెంట్లో సజ్జనార్ అంటూ ఓ ట్రాక్ రికార్డ్ ఉంది. ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ గా పేరున్న ఆయన కొన్నాళ్ల పాటు ఖాకీ చొక్కా వదిలి ఆర్టీసీ ఎండీగా కూడా పని చేయాల్సి వచ్చింది. మళ్లీ ఇప్పుడు హైదరాబాద్ పోలీస్ బాస్ గా మరోసారి లాఠీ పట్టుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన "ట్రాక్ రికార్డ్ పై స్పెషల్ స్టోరీ."%ఖూూ% సజ్జనార్.. ఈ పేరు వింటే నేరస్తులు, రేపిస్టుల గుండెల్లో రైళ్లు పరిగెడుతుంటాయి. ఎందుకంటే ఆయన ఎన్కౌంటర్ స్పెషలిస్ట్. సంచలనం సృష్టించిన వరంగల్ ఇంజనీరింగ్ కాలేజీ యువతులపై యాసిడ్ దాడి, హైదరాబాద్ సమీపంలో జరిగిన దిశా రేప్.. ఈ రెండు కేసుల్లో ఆయన హాయంలో ఏడుగురు నేరస్తులు ఎన్కౌంటర్ లో హతమయ్యారు. ఆ తర్వాత ప్రభుత్వం ఆయనను %యూ=ుజ% ఎండీగా నియమించింది. అక్కడ కూడా తనదైన మార్క్ చూపిన సజ్జనార్.. నాలుగేళ్ల తర్వాత ఆయన మళ్లీ యూనిఫాం వేయనున్నారు. ఇటీవల హైదరాబాద్ లో క్రైమ్ రేటు విపరీతంగా పెరిగిపోయింది. అందుకే ప్రభుత్వం సజ్జనార్ కు మళ్లీ లాఠీ చేతికిచ్చిందన్న చర్చ సాగుతోంది. 2008లో వరంగల్ ఎస్పీగా ఉన్నప్పుడు, ఇంజనీరింగ విద్యార్థినులపై యాసిడ్ దాడి చేసిన ముగ్గురు నిందితులను సజ్జనార్ ఎన్కౌంటర్లో లేపేశారు. ఆ టైంలో ఆయనపై పెద్ద ఎత్తున ప్రసంశలు వచ్చాయి. నిందితులు క్రైమ్ సీన్ రీక్రియేషన్ సమయంలో తప్పించుకునే ప్రయత్నంలో పోలీసులపై దాడి చేశారు. పోలీసుల ఆత్మరక్షణలో ఎన్కౌంటర్ జరిగింది. ఈ సంఘటనతో 'ఎన్కౌంటర్ స్పెషలిస్ట్' అనే ట్యాగ్ సజ్జనార్కు వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసిన పని సామాన్య ప్రజలు మెచ్చుకున్నారు.

2018 మార్చిలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్గా నియమితులైన సజ్జనార్ క్రైమ్ రేట్ తగ్గించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు, పిల్లల సేఫ్టీ, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీపై ఫోకస్ చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్, సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలు తీసుకువచ్చారు. 2019, నవంబర్ 27న జరిగిన వెటర్నటీ డాక్టర్ దిశ హత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మహబూబ్ నగర్ చెందిన మహ్మద్ ఆరిఫ్ పాషా, జొల్లు శివ, నవీన్, చెన్నకేశవులు షాద్‌నగర్ %యా==% టోల్గేట్ సమీపంలో దిశాను అత్యాచారం చేసి, హత్య చేశారు. మృతదేహాన్ని షాద్ నగర్ మండలం చటాన్ పల్లి జాతీయ రహదారిపై ఉన్న వంతెన కిందకు తీసుకెళ్లి డీజిల్ పోసి నిప్పంటించారు. ఈ కేసు రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైంది. స్పాట్లో ఎలాంటి ఆధారాలు దొరక్కపోయినా ఈ కేసు సజ్జనార్ వారం రోజుల్లోనే ఛేదించారు.

## నీట మునిగిన పంట పొలాలు




తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 28 ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉన్న రిజర్వాయర్ నిండడంతో నీటిని దిగువకు విడుదల చేశారు. సేరుపల్లి శ్రీరంగాపూర్ గ్రామాలకు చెందిన కొంతమంది రైతు పంట పొలాలు నీటిలో మునిగాయి. ఇప్పటికే రెండు నెలల క్రాపుఅయింది. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. వర్షం పెరిగే అవకాశం ఉంటే మరిన్ని గేట్లు తెరిచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ఎంబీబీఎస్ లో సీటు సాధించిన గౌతమ్ రాజ్ ను సన్మానించిన పూర్వ ఉపాధ్యాయులు



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 28పెబ్బేరు పట్టణానికి చెందిన షాను వర్ధన్ కుమారుడు గౌతమ్ రాజ్ ను ఆదివారం పూర్వ ఉపాధ్యాయులు సన్మానించారు. సందర్భంగా వారు మట్లాడుతూ గౌతమ్ రాజ్ ఎంబీబీఎస్ లో సీటు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మెడికల్ కళాశాల లో సీటు సాధించిన గౌతమ్ రాజ్ ఎంబీబీఎస్ పూర్తి చేసి సమాజసేవ లో పాల్గొని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు బాలరాజు, రవీందర్, ఎల్లస్వామి, శంకర్, శుర్యకర్ణ, ప్రభాకర్, రాజేష్, కుమార్, మల్లేష్, మురళి గౌడ్,  ఫయద్దీన్, షాణువర్ధన్  మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవిగా వాసవి మాత



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 28  పెబ్బేరు మండలంలోని దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఏడో రోజు ఆదివారం శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి మూలవిరాట్తో పాటు ఉత్సవ విగ్రాహానికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు పూజలో కూర్చుకున్నారు. మహిళలు, చిన్నారులు చిన్నమ్మవారి వద్ద కుంకుమార్చన, తదితర పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురుషులు, మహిళలు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళహారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నప్రసాదం, అల్పాహారం వితరణ చేశారు.

### పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ రేబిస్ దినోత్సవం







తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 28  పెబ్బేరు పట్టణంలోని నేడు పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రం పెబ్బేరు యందు ఉచితంగా పెంపుడు కుక్కలకు మరియు పిల్లులకు రేబీస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ మరియు సిబ్బంది శివాజీ ఎల్ఎస్ఎ, కరుణాకర్ ఆఫీస్ సబార్డినేట్ పాల్గొన్నారు

# శ్రీరంగాపూర్ జలాశయం నుండి నీటి వృధాను అరికట్టండి






తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 28శ్రీరంగాపూర్ రంగసముద్రం రిజర్వాయర్ నుండి ప్రధాన గేటు ద్వారా వదిలే నీటిని వృధా చేయకుండా అరికట్టాలని శ్రీరంగాపూర్,  గుంపన్ పల్లి, నాగసానిపల్లి, గోవర్ధనగిరి, పుల్గర్ చర్ల, వీపనగండ్ల,సంగినేనిపల్లి శివారు రైతులు యాసంగి పంటకు పూర్తిస్థాయిలో నీరు అందించే విధంగా నీటి సామర్థ్యాన్ని కొనసాగించాలని కోరుతున్నారు. ఇప్పటివరకు కూడా రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ యొక్క సామర్థ్యం 1.898టీఎంసీ లు కానీ పూర్తిస్థాయిలో నింపడం లేదు.నికర సాగు విస్తీర్ణంలో డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా 30, 000 ఎకరాలకు దరిదాపుగా సాగునీరు అందించే ఈ రిజర్వాయర్ యాసంగి పంటకు నీటి కొరకు చివరి ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ కూడా పూర్తిగా జమ్మూ మరియు బురదతో నిండి ఉంటుంది కెనాల్ నిర్మించినప్పటి నుంచి ఇప్పటివరకు కూడా జమ్ము తొలగింపు బురద మట్టి తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోనందున పూర్తిగా దెబ్బతిని కెనాల్లు చాలా ఇబ్బందిగా మారడం జరిగింది. గతంలో %వీచీ=జు+బా% ద్వారా కాలువలు పూడికలు తీసేవారు ప్రస్తుతం అది కూడా కొనసాగించలేకపోయింది వెంటనే బ్యాలెన్స్ రిజర్వాయర్లు పూర్తిస్థాయి నీటి సామర్థ్యాన్ని కొనసాగించి రెండు పంటలకు రైతులకు నీరు ఇచ్చే విధంగా కృషి చేయాలని స్థానిక రైతులు కోరుచున్నారు

# సుజాతనగర్ బతుకమ్మ ఘాటు వద్ద సౌకర్యాల లోపం - ప్రజలకు ఇబ్బందులు





తొలిసమయంభద్రాద్రి కొత్తగూడెం/సుజాత నగర్ సెప్టెంబర్ 28భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాటు వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం తరపున బతుకమ్మ పండుగను ఘనంగా జరపాలని పిలుపునిచ్చినప్పటికీ స్థానిక స్థాయిలో ఘాట్ల వద్ద అవసరమైన సౌకర్యాలు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు చిన్న పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు శుద్ధి చేసిన తాగునీరు లైటింగ్ సదుపాయం తాత్కాలిక టాయిలెట్లు భద్రతా చర్యలు లేకపోవడం వల్ల పండుగ వాతావరణం కన్నా ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి సాయంత్రం వేళల్లో వెలుతురు లేకపోవడం వల్ల మహిళలు అసౌకర్యానికి గురవుతున్నారుప్రజలు స్థానిక అధికారులను పలుమార్లు కోరినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పండుగను అధికారికంగా జరపాలని మాత్రమే చెబుతున్నారు కానీ సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారు అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారుబతుకమ్మ ఘాటు వద్ద తక్షణమే తాగునీరు లైటింగ్ టాయిలెట్లు శుభ్రత వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## సోనీ మొబైల్స్ షాప్ ప్రారంభించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 28 పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో వడ్డె రమేష్ ఏర్పాటు నూతన సోనీ మొబైల్ షాప్ ను మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు ప్రారంభించారు.వడ్డే రమేష్ %డ% బ్రదర్స్ కు శుభాకాంక్షలు తెలిపి, ఆల్ ది బెస్ట్ చెప్పారు. మీ వ్యాపారం రోజు రోజు కి అభివృద్ధి చెందాలని , యువత కూడా గవర్నమెంటు జాబులు అనకుండా వ్యాపారాల్లోకి కూడా రావాలని కోరారుకార్యక్రమం లో మండల అధ్యక్షులు వనం రాములు టౌన్ అధ్యక్షులు దిలీప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీసాయినాథ్ వైస్ చైర్మన్ కర్రే స్వామి ఎల్లారెడ్డి గోపిబాబు జగన్నాథం నాయుడు ముఖ్య నాయకులు వడ్డే ఈశ్వర్ రాజశేఖర్ విశ్వరూపం శంకర్ నాయుడు వెంకటయ్యపృథ్వీరాజ్ వెంకటేష్ మధు రామచంద్రయ్య మజీద్ వీరస్వామి వీరబోజ సాయిరెడ్డి బలరాం సీను శాంతన్న మన్యం శరత్ బాబు రాములు వేణు శేఖర్ గౌడ్ శివశంకర్ గౌడ్ నరేష్ శేఖరాచారి చెన్నయ్య నగేష్ మోహన్ నాగిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గోల్డ్ బాలస్వామి గొల్ల బాలస్వామి బాలగౌడ్ రమేష్ అఖిల్ భారతి వసంత్ సంతోష్ నరేందర్ తోకల అంజి వేణు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## కె.టి.ఆర్ ప్రజాగర్జనకు భారీ కాన్వాయ్ తో  కదలిన ప్రజా నాయకులు మాజీ మంత్రివర్యులు.





తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 28 అచ్చంపేటలో కె.టి.ఆర్ ప్రజాగర్జన సమావేశానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వందలాది వాహనాలలో నాయకులు, కార్యకర్తలతో కలసి బి.ఆర్.ఎస్ జెండా ఊపి ర్యాలీగా బయలుదేరివెళ్లారు ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కె.టి ఆర్ సమావేశానికి స్వచ్ఛందంగా తరలివస్తున్నారని రెండు ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం మూటగట్టుకున్న ప్రజావ్యత్రికతకు ఇది నిదర్శనం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగిస్తోంది అని ధీమా వ్యక్తం చేశారు.

దిన పత్రిక తొలి సమయం

సోమవారం 29 సెప్టెంబర్ 2025

## దశ దినకర్మ లో పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు.




తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 28ఈరోజు పెబ్బేరు మండల %వఇ% జడ్పీటీసీ పద్మ వెంకటేష్ గారి పిలుపు మేరకు రంగాపూర్ గ్రామంలో... ఇటీవల మరణించిన కీ" శే" శ్రీ పెద్దింటి సుంకన్న గారి దశ దినకర్మలోలి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో... శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి కురుమయ్య, మండల టిడిపి నాయకులు కె ఆంజనేయులు మరియు జల్లాపురం శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభినవ ద్రోణాచార్య కందునూరి కొమురయ్య కు ఘనమైన నివాళులు

## పూల మాలతో నివాళులు అర్పించిన సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు.





తొలిసమయం:ఇనుగుర్తి సెప్టెంబర్ 28:అభినవ ద్రోణాచార్య కందునూరి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజు ఇనుగుర్తి సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు కొమురయ్య విగ్రహానికి పూలమాల తో ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమురయ్య తన ప్రవృత్తి లో భాగంగా ఎంతో మంది వాలీబాల్ క్రీడాకారులను తీర్చి దిద్ది ఇనుగుర్తి ని దేశస్థాయిలో నిలిపారని,వాలీబాల్ క్రీడ తో ఎంతో మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కలిగాయని కొనియాడారు. కార్యక్రమం లో సట్ల బిక్షపతి,కన్న సాంబయ్య,బొబ్బిలి మల్లారెడ్డి,వద్దిరాజు దేవేందర్, వద్దిరాజు వెంకన్న, ఓరుగంటి శంకరయ్య, కందునూరి వెంకన్న, తాళ్లపెల్లి సతీష్, కందునూరి శ్రీరాములు, శీలం మధు సూదన్ రెడ్డి,ఓరుగంటి శంకరయ్య, మూల శ్రీనివాస్ రెడ్డి, తమ్మడపెల్లి కుమార్, పరుపాటి రాజేందర్, కందునూరి వెంకటేశ్వర్లు, తాళ్ల ప్రణయ్,సంగెం సారయ్య.. ఓరుగంటి శంకరయ్య వాలీబాల్ క్రీడాకారులకు రెండు బాల్ లు అందజేశారు.

## తాటిపాముల గ్రామంలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 28శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాతను దర్శించుకొని,అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్ వారి తో పాటు తాటిపాముల చౌడేశ్వరి అమ్మవారి మిత్ర మండలి సభ్యులు %డ% ప్రకాష్ శాస్త్రి,వెంకటయ్య, రాజు, నాగేంద్రం, నర్సింహా, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో బతుకమ్మ సంబరాలు , రావణ దహన పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా జరగనున్న బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సంబంధిత అధికారులను సమన్వయంతో పని చేయాలని, మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనే ఈ వేడుకలు ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా జరుగేలా చూడాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, వేదిక ఏర్పాటు, శానిటేషన్ వంటి అంశాలను వారు ప్రత్యేకంగా పరిశీలించారు..

అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అక్టోబర్ 2వ తేదీన పట్టణంలోని యతీరాజారవ్ పార్కులో నిర్వహించబోయే రావణ దహన కార్యక్రమం స్థలాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దసరా పండుగలో భాగంగా జరిగే రావణ దహన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని సూచించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసు విభాగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు



చేయాలని ఆదేశించారు..ఈ కార్యక్రమాల్లో అధికారులు, పోలీసు అధికారులు, నియోజకవర్గ నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలందరూ కుటుంబాలతో కలిసి ఈ రెండు పండుగల వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు..

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆగం - ఆగం ( చిట్యాలలో)

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన చిట్యాల గ్రామ బిసి నాయకులు



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 28పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామ నాయకులు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మర్యాదపూర్వం కలిశారు రానున్న స్థానిక ఎలక్షన్లలో బీసీలకు అవకాశం ఇవ్వాలంటూ కలవడం జరిగింది గత 20 సంవత్సరాల నుండి బీసీ సర్పంచి రిజర్వేషన్ వచ్చిందే లేదంటూ వాపోయారు చిట్యాల లో రాజకీయపరంగా రాజకీయాలకు అతీతంగా రిజర్వేషన్లు చేస్తున్నారని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పి నేడు చిట్యాల గ్రామంలో సుమారు 1500 మంది బీసీ జనాభా ఎస్సీ వారు సుమారు 500 ఓటర్లు కలవు అయినను బీసీకి సర్పంచ్ జనరల్ ఇవ్వలేదు ఎంపీటీసీ ఇవ్వలేదు. సర్పంచ్ ఎంపీటీసీలకు గాను ఎస్సీ రిజర్వేషన్ కల్పించినారు బీసీల మనుగడను దెబ్బతీసే దిశగా రాజకీయ కోణంలో గత ప్రభుత్వాలు చేసినాయని వాపోయారు ఇప్పటికైనా కాంగ్రెస్ ఏర్పడ్డాక బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానంటూ ఇచ్చిన మాట మేరకు మా గ్రామంలో ఈసారి కనీసం సర్పంచ్ క్యాండిడేట్ కైనా బీసీ రిజర్వేషన్ బిసి జనరల్ ఇవ్వాల్సిందిగా కోరుచున్నామని స్థానిక ఎమ్మెల్యేను కలిసి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చిట్యాల గ్రామ మాజీ ఎంపిటిసి మహమ్మద్ రహీం మాజీ వార్డ్ మెంబర్లు ఆకుతోట వెంకన్న గుంటుక కుమారస్వామి యూత్, నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# నిరుపేద అమ్మాయికి ప్రభుత్వ ఉద్యోగం






తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 28పెబ్బేరు మండలంలోని ఇటీవల విడుదలైన గ్రూప్%-%2 ఫలితాల్లో పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెల్లిమిళ్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సోని అనే అమ్మాయి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైంది. వివరాల్లోకి వెళ్తే.. చెలమిళ్ల గ్రామానికి చెందిన ఎ. రాముడు, సువర్ణలు పెబ్బేరు పట్టణంలోని కర్నూలు వెళ్లే రోడ్డులో చిన్న టీ హోటల్ నడుపుతూ పిల్లలను చదివించారు. వారికి ముగ్గురు సంతానం కాగా అందులో సోని చిన్నది. పీజీ పూర్తి చేసింది. గ్రూప్స్ కోసం ప్రత్యేకంగా ప్రిపేరై పరీక్షలు రాసింది. ఫలితాల కోసం వేచిచూడగా ఎట్టకేలకు ఆమెను ప్రభుత్వం ఉద్యోగం వరించింది. ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో ఎక్స్టెన్షన్ ఆఫీసర్(గ్రేడ్%-%1 సూపర్వైజర్) గా ఎంపికైంది. అమ్మాయికి జాబ్ రావడంతో వారి కుటుంబంలో సంతోషం వెల్లివిరిసింది. ప్రభుత్వ శాఖలో జాబ్ కొట్టినందుకు చాలా హ్యాపీగా ఉందని దానికి తగిన న్యాయం చేస్తూ ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు ప్రయత్నిస్తానని సోనీ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొలి సమయం రాయపర్తి సెప్టెంబర్ 28 రాయపర్తి మండల కేంద్రంలో జరుగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, ఎమ్మెల్యే గారు స్థానిక భక్తులతో కలసి అమ్మవారికి హారతి ఇచ్చి ఆశీర్వాదాలు పొందారు..తరువాత రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు కూడా హాజరయ్యారు. అక్కడ గ్రామస్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, ఉత్సవాల్లో పాల్గొన్నారు..దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధైర్యం పెరుగుతాయి. ఇటువంటి పండుగలు గ్రామాల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు చిన్నారులకు మన సంప్రదాయాలను పరిచయం చేస్తాయి. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని పేర్కొన్నారు..అలాగే, ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని



ఆరాధించి క్షేమం, ఆనందం పొందాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# జన్యు సమస్యలపై పోరాటం



షాలిని కేడియా.. ముంబైకి చెందిన ఆరోగ్య ఉద్యమకారిణి. ఫ్రాజల్ ఎక్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు. తనో ఏకవ్యక్తి సైన్యం. నివాస సముదాయాల దగ్గరికి వెళ్లి.. మైకు పట్టుకుని నిలబడతారు. తాను చెప్పే మాటలు ఆలకించమని అభ్యర్థిస్తారు. 'ఎవరికి తెలుసు? మూడున్నర వేలమందిలో మీ బాబు ఒకడు కావచ్చు. నాలుగువేల మందిలో మీ పాప ఒకరు కావచ్చు. ఫ్రాజల్ ఎక్స్ సింగ్రోమ్ ఎవరినైనా బాధించొచ్చు. ఆ లక్షణాలు తెలిస్తే.. చికిత్స సులభమే' అని మొదలుపెడతారు. అప్పటికే జనం గుమిగూడి ఉంటారు. చిట్టచివరి వ్యక్తి సందేహాన్ని కూడా తీర్చేశాకే అక్కడి నుంచి కదులుతారు షాలిని. ఆన్‌లైన్‌లోనూ ఆమె చురుగ్గా ఉంటారు. ప్రతి సామాజిక మాధ్యమాన్నీ సద్వినియోగం చేసుకుంటారు. ప్రెగ్నెన్సీ సమయంలో డీఎన్ఏ పరీక్ష చేయించడం ద్వారా ఫ్రాజల్ ఎక్స్ సింగ్రోమ్ బయటపడుతుంది. ఇదో జన్యుపరమైన రుగ్మత. దీనివల్ల పిల్లల్లో మానసిక ఎదుగుదల లోపిస్తుంది. ముద్దముద్దగా మాట్లాడతారు. బెరుకు బెరుకుగా ఉంటారు. ఇట్టే కోపం, ఏడుపు వచ్చేస్తాయి. తానే స్వయంగా ఓ పన్నెండువేల మందికి పరీక్షలు చేయించారు శాలిని. ముప్పై రెండు సంవత్సరాల క్రితం శాస్త్రవేత్తలు ఈ జన్యు సమస్యను గుర్తించారు.

# లండన్‌లో.. ఇండియన్ ఫ్యాషన్ గురు!





అనుభవాన్ని మించిన బిజినెస్ ఐడియా ఉండదేమో. అప్పటికి ఆష్నీ షాకు ఇరవై నిండాయి. లండన్‌లో ఫిల్మ్ మేకింగ్ చదువుతున్నది. అంతలోనే తన పెండ్లి కుదిరింది. 'షాపింగ్ కోసం ఇండియా వెళ్లడం ఎందుకు? ఇక్కడే కొనేద్దాం' అనుకుంది. కానీ లండన్ వీధులన్నీ తిరిగినా భారతీయ డిజైనర్ వస్త్రాలు కనిపించలేదు. దీంతో ముంబై విమానం ఎక్కాల్సి వచ్చింది.

ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ కంపెనీ.. సబ్యసాచి స్టోర్‌లో షాపింగ్ చేయాల్సి వచ్చింది. వివాహ వేడుకలు పూర్తికాగానే ఆమె చేసిన మొదటి పని.. లండన్‌లోని నాటింగ్ హిల్స్ ప్రాంతంలో ఆష్నీ అండ్ కో పేరుతో ఇండియన్ బ్రైడల్ బొటిక్ ప్రారంభించడం. తొలి రోజుల్లో చాలా ఇబ్బందులే పడింది.

ఆత్మవిశ్వాసంతో ప్రతి సవాలునూ ఎదుర్కొంది. మొత్తానికి వ్యాపారంలో నిలదొక్కుకుంది. ఇప్పుడు, తాను తొలుత షాపింగ్ చేసిన ముంబై మహానగర వీధుల్లోనూ ఆష్నీ అండ్ కో బొటిక్ తెరిచింది. నయాపైసా అప్పు చేయకుండా.. వ్యాపారాన్ని ప్రారంభించడం, విస్తరించడం తన ప్రత్యేకత.

# చాంపియన్ సావిత్రి



ఆమె మైదానంలో కాలుపెడితే.. మూడు క్రీడల చాంపియన్. ఒడ్డున నిలబడి తీర్పు చెబితే తిరుగులేని అంపైర్. విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని గుర్తించడంలో కిటుకు తెలిసినఫిజికల్ డైరెక్టర్. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలేజి ఫిజికల్ డైరెక్టర్ కొత్త సావిత్రి.. ఆటలే ఆలంబనగా అనేకమంది విద్యార్థినుల జీవితాలు మార్చారు.ఆమె రాకెట్ పడితే ప్రత్యర్థులకు చెమటలే. సింగిల్.. డబుల్స్.. మిక్స్‌డ్ డబుల్స్.. ఫార్మాట్ ఏదైనా సక్సెస్ మాత్రం కొత్త సావిత్రిదే. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు సావిత్రి. యాభై ఆరేండ్ల నడి వయసు ఆమెకు అవరోధమే కాదు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి మహిళా జూనియర్ కాలేజీలో ఉద్యోగంలో చేరిన సావిత్రి.. అక్కడే డిగ్రీ కాలేజీ పీడీగా ప్రమోషన్ పొందారు. తనకు బాల్యం నుంచీ ఆటలంటే ఇష్టం. మూడు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించారు.షటిల్, బ్యాడ్మింటన్,టెన్నిస్‌లో ఎన్నో పతకాలు సాధించారు. ఇతర దేశాల్లో కూడా సత్తా చాటారు. భర్త సుధాకర్‌రెడ్డి షటిల్ కోచ్ కావడం తనకు కలిసొచ్చిన అంశం. టర్కీ, డెన్మార్క్, దుబాయ్, ఆస్ట్రేలియా, జర్మనీ, కెనడా.. క్రీడాకారిణిగా సావిత్రి తిరగని దేశం లేదు. ఆడని మైదానం లేదు. తన సర్వీసులో.. ఏకంగా ఐదు వేల మంది విద్యార్థినులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించారు. ఆ జాబితాలో.. పాల్వంచ కస్తూర్బాగాంధీ కాలేజీ ప్రిన్సిపల్ తులసి కూడా ఉన్నారు.తొలి లేడీ అంపైర్‌జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు రిఫరీ ఉండాల్సిందే. వారినే అంపైర్ అనీ అంటాం. రిఫరీ ఎంపికకు ఓ పరీక్ష ఉంటుంది. సావిత్రి ఆ వడపోతలో ఉత్తీర్ణత సాధించి..

రాష్ట్రంలోనే తొలి మహిళా రిఫరీగా నియమితులయ్యారు. గత ఏడాది.. గోవాలో జరిగిన షటిల్ టోర్నమెంట్‌లో చాంపియన్‌షిప్ కూడా సాధించారు సావిత్రి. సింగరేణి కాలేజీ ఆట మైదానం ఉదయం, సాయంత్రం విద్యార్థులతో కళకళలాడుతూ ఉంటుందంటే.. అదంతా సావిత్రి చొరవే. ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి, సానబట్టి, రత్నాల్లా తయారు చేయడం ఆమె ప్రత్యేకత. 'నాకు చాంపియన్‌షిప్ రావడం కంటే.. నా కాలేజీలో చదువుకున్న పిల్లలకు మంచి మంచి ఉద్యోగాలు రావడమే ఎక్కువ సంతోషంకలిగిస్తున్నది. ఈ రూపంలో ఎంతోమంది అమ్మాయిల జీవితాల్ని మార్చగలిగినందుకు సంతోషంగా ఉంది. నాకు చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టం. అందుకే మూడు ఆటల్లో చాంపియన్‌షిప్ సాధించాను' అని చెబుతారు ఫిజికల్ డైరెక్టర్ సావిత్రి.

# భారతమాతకు జేజేలు!



ఒకప్పుడు అది కరువు ప్రాంతం. ఏ ఉపాధీ ఉండేది కాదు. అలాంటి పరిస్థితులలో మహిళలంతా కలిసి తమ గెలుపు కథను తామే రాసుకున్నారు. కష్టపడి సంపాదించే ప్రతి రూపాయినీ జాగ్రత్తగాపొదుపు చేసుకోవడమే ఆర్థిక సాధికారతకు మార్గమని భావించారు.ఆ లక్ష్య సాధనలో భాగంగా.. భారతమాత మండల మహిళా సమాఖ్యను ఏర్పాటు చేసుకున్నారు. ఆ పరివారమే ఇప్పుడు దేశవ్యాప్తంగా 337 సంఘాలతో పోటీపడి ఉత్తమ మహిళా సమాఖ్య పురస్కారానికి ఎంపికైంది.

భీమదేవరపల్లి.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుత హనుమకొండ జిల్లాలో ఉంది. అప్పట్లో ఇక్కడ కరువు రాజ్యమేలేది. దీంతో ప్రతి ఇల్లూ ఓ అప్పుల కుప్పగా మారింది. స్థానికంగా ఉపాధి అవకాశాలూ నామ మాత్రమే. దీంతో పిల్లల్ని చదివించలేని పరిస్థితి. ఆడపిల్లలకు పెండ్లి చేయలేని పేదరికం. ఈ సమస్యకు పరిష్కారం వెతకడానికి మహిళలు నడుం బిగించారు. భీమదేవరపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో స్వయం సహాయ సంఘం(ఎస్‌హెచ్‌జీ)గా ఏర్పడ్డారు. గ్రామంలోని గ్రూపులన్నీ కలిసి గ్రామ సమాఖ్యగా%ొా% గ్రామ సమాఖ్యలన్నీ కలిసి 'భారతమాత మండల మహిళా సమాఖ్య'గా రూపుదాల్చాయి. ఒక్కో స్వయం సహాయక సంఘంలో 10 నుంచి 19 మంది సభ్యులు ఉంటారు. ఐదొందల మందితో మొదలైన భారతమాత మండల సమాఖ్య బలగం ఇప్పుడు ఆరువేలు దాటింది. 1139 ఎస్‌హెచ్‌జీలు, 49 గ్రామ సంఘాలుగా విస్తరించింది. సంఘం ఏర్పడిన తొలిదశలోనే.. ప్రతి సభ్యురాలు రోజుకు ఒక రూపాయి చొప్పున నెలకు రూ. 30 పొదుపు చేయడం తప్పనిసరి చేశారు. అందులో ప్రతిపైసా సమర్థంగా వినియోగించుకున్నారు. అవసరం ఉన్న మహిళలకు రుణంగా ఇచ్చారు. అప్పు తీసుకున్నవారు ఆ మొత్తాన్ని వ్యవసాయానికి, పిల్లల చదువులకు వినియోగించారు. క్రమంగా స్వయం ఉపాధివైపూఅడుగులు వేశారు. పాడి పరిశ్రమ, పిండి గిర్ని, కూరగాయల సాగు, టైలరింగ్, నూనె మిల్లు నిర్వహణ.. ఇలా ఆసక్తి ఉన్న వ్యాపార మార్గాన్ని ఎంచుకున్నారు. అందులో విజయం సాధించారు. నాలుగురాళ్లు వెనకేసుకున్నారు. కుటుంబానికి అండగా నిలిచారు.

**ఆర్థిక సాధికారత..** పొదుపు సంఘాలు ఏర్పడిన కొత్తలో ఒక్కో గ్రూపునకు రూ.15 వేల బ్యాంకు రుణానికి మాత్రమే అర్హత ఉండేది. ఇప్పుడు ఆ మొత్తం సగటున రూ.23 లక్షలకు చేరింది. ఒక్కో సభ్యురాలికి సగటున కనీసం రూ.2 లక్షల బ్యాంకులోను అర్హత వచ్చింది. ప్రతి సంఘంలో మొదట్లో రూ.25 వేల కార్పస్ ఉండేది. ఇప్పుడది రూ.5 లక్షలకు చేరింది. ఎలాంటి గ్యారంటీ లేకుండా ప్రతి సంఘానికి రూ.22 వేల వరకు లోన్లు ఇస్తున్నాయి బ్యాంకులు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాల సదుపాయాన్ని కల్పించింది.దాన్నీ వినియోగించుకుంటున్నారు. రుణాల తిరిగి చెల్లింపు కూడా నూటికి నూరు శాతమే. సంఘాల ఆర్థిక నిర్వహణ పక్కాగా ఉంది.అన్ని వివరాలు డిజిటలైజ్ చేయడంతో ఈ సమాఖ్యకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. సంఘాలు అందించిన పెట్టుబడితో లాభదాయకమైన పంటలు పండిస్తూ రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతంఅవుతున్నాయి. సమాఖ్య ఆధ్వర్యంలో.. 28 రైతు ఉత్పత్తి సంఘాలు, ఐదు పాడి ఉత్పత్తి సంఘాలు ఏర్పడ్డాయి. రెండు వడ్ల కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో 70 శాతం ప్రజలు పేదరికంలో ఉండేవారు. తాజా నివేదిక ప్రకారం ఇది 40 శాతం లోపే ఉన్నది.మహిళల చొరవతో సాధించిన అద్భుత విజయం ఇది. కాబట్టే నాబార్డ్, ఏపీ మాస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా అందించే జాతీయ పురస్కారం దక్కింది. ఈ ఘనత కోసం 337 సంఘాలు తీవ్రంగా పోటీపడ్డాయి.

**అందరి సహకారంతో..** గతంలో పైసల కోసం అనేక కష్టాలు పడ్డాం. మా మండలంలో కూలీ కూడ సక్కగా దొరక్క పోయేది. అందుకే మేం పొదుపు చేసుకునే ఆలోచన చేసినం. అందరి కష్టంతో మా సమాఖ్య ఆర్థికంగా బల పడింది. ప్రతి మహిళకూ ఈ లాభాలు దక్కుతున్నాయి. సభ్యుల కృషి, ప్రభుత్వ చొరవ, అధికారుల తోడ్పాటుతోమా సమాఖ్య జాతీయ అవార్డుకు ఎంపికైంది.

**పోలు రజిత, సమాఖ్య అధ్యక్షురాలు**

**సంతోషంగా ఉంది..** క్రమం తప్పకుండా రుణాలు తిరిగి చెల్లిస్తున్నాం. అధికారుల సూచనతో అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం. మా సభ్యుల ఆరోగ్యం కోసం అనేక చర్యలు చేపట్టాం.

# లక్కీ.. లక్క గాజులు!







కుటుంబానికి అండగా నిలవాలనే ఆలోచన.. ఓ స్టార్టప్ ఏర్పాటుకు కారణమైంది. పది మందికి ఉపాధి మార్గమైంది. ఆదాయాన్ని పెంచుకునే క్రమంలో హ్యాండ్ మేడ్ గాజులను ఇతర రాష్ట్రాలకూ సరఫరా చేస్తున్నది ఆమె. అంతేకాదు, వీహబ్ నేర్పిన వ్యాపార మెలకువలతో లక్క గాజుల తయారీని కుటీర పరిశ్రమ స్థాయికి తీసుకెళ్లింది. అలా, సృజనలో తనకు తిరుగులేదని నిరూపించుకుంటున్నది నిజామాబాద్ జిల్లాకు చెందిన ఉజ్మా బేగం. ఉజ్మా బేగం.. తెలివైనది. చురుకైనది. కష్టసుఖాలు తెలిసిన యువతి. డిగ్రీ వరకూ చదివింది. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ తన సొంతూరు. పెండ్లి తర్వాత, తన అత్తింటికి అండగా నిలవాలనుకుంది. ఇద్దరు పిల్లల చదువులు, ఇంటి ఖర్చులకు సరిపడేంత ఆదాయం సమకూరితే చాలన్నట్టు మొదలు పెట్టింది. గాజుల తయారీలో అపార అనుభవం ఉన్న మామయ్య దగ్గర శిక్షణ తీసుకుంది. క్రమంగా ఆ కళపై పట్టు సాధించింది. నలుగురికీ నేర్పగల నైపుణ్యమూ అబ్బింది. అప్పటినుంచి ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇచ్చేది. ఆ వ్యాపకాన్ని కొనసాగిస్తూనే.. ఎనిమిదేళ్ల కిందట లక్క గాజుల తయారీ యూనిట్ ప్రారంభించింది. ఆధునిక ఫ్యాషన్లకు దీటుగా, అతివలను ఆకట్టుకునే డిజైన్లకు ప్రాణం పోసింది. ఒకరిద్దరితో మొదలైన వ్యాపారం క్రమంగా పదిహేను మందికి జీతాలు ఇచ్చే స్థాయికి చేరింది. మరికొంతమంది పార్ట్‌టైమ్ సిబ్బందీ ఉన్నారు. తొలుత యూనిట్ నిర్వహణ సులభంగానే అనిపించినా.. ఆర్థిక సమస్యలు నిత్యం వెనక్కి లాగేవి. కొన్నిసార్లు ముడిసరుకు కొనుగోలుకు కటకట. కొన్నిసార్లు జీతాలకు ఇబ్బంది. ఏం చేయాలో తోచని పరిస్థితి. ఆ సంక్షోభ సమయంలో భర్త అండగా నిలిచారు. ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) సమకూర్చిన సొమ్ము దానికి తోడైంది. అలా కష్టాలు గట్టెక్కాయి. దీంతో ఉజ్మా బేగం నాణ్యత మీదే దృష్టిపెట్టింది.

**సృజనతో...**

కస్టమర్లు కొత్తదనాన్ని కోరుకుంటారు. ట్రెండ్స్ ఫాలో అవుతారు. ఆ నాడిని మనం పట్టుకోవాలి. సృజనతో మెరుపులు మెరిపించాలి. అప్పుడే, మనసులు గెలుస్తాం. మనుగడ సాధిస్తాం. కొత్త డిజైన్లు సృష్టించడంలో ఉజ్మాకు తిరుగులేదు. దీంతో ఆర్డర్లు పెరిగాయి. ఉత్పత్తి అధికమైంది. ఆ లక్క గాజులకు మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్, కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాలతోపాటు, పొరుగు రాష్ట్రాల్లోనూ మంచి గిరాకీ ఉంది. తన దగ్గర నేరుగా కొనే కస్టమర్ల సంఖ్యే దాదాపు ఐదొందలు. ఇక రిటెయిలర్ల ద్వారా కొనేవారు లెక్కలేనంతమంది. నిజంగానే ఆ లక్క గాజులు ఏ అంతర్జాతీయ శ్రేణి కారా□నాలోనో తయారు చేసినట్టు ఉంటాయి.

**వీహబ్‌తో దోస్తీ...**

'నా ప్రయాణంలో వీహబ్ సహకారం మరువలేనిది' అని చెబుతుంది ఉజ్మా. తొలి దశలో ఐకేపీ ఆర్థిక ప్రోత్సాహం అందిస్తే.. ఎదుగుతున్న దశలో వీ హబ్ నేనున్నానంటూ తోడైంది. ఆ అనుబంధమూ విచిత్రంగానే మొదలైంది. జిల్లా డ్వాక్రా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశానికి వీ హబ్ సీఈవో దీప్తి రావుల వెళ్లారు. అక్కడే ఉజ్మా ఆమెను సంప్రదించింది. ఆమె చురుకుదనం, ఉత్సాహం దీప్తికి చాలా నచ్చాయి. వీహబ్‌కు ఆహ్వానించారు. ఉజ్మా ఉత్సాహంగా హైదరాబాద్ ప్రయాణమైంది.. వీహబ్ ఓ స్ఫూర్తికేంద్రంలా కనిపించింది ఆమెకు. ఓరియెంటేషన్ సెషన్‌లో పాల్గొనడం ద్వారా వ్యాపారానికి అవసరమైన నిర్మాణ వ్యవస్థ, మార్కెటింగ్, ఫైనాన్స్ తదితర అంశాలపై అవగాహన వచ్చింది. ఆ సూత్రాలను తన యూనిట్‌కు అన్వయిస్తూ క్రమంగా విస్తరణ చేపట్టింది ఉజ్మా.



ఏపీ, తెలంగాణలోని ఔత్సాహిక మహిళలకు తరచూ శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది ఉజ్మా. వారాల తరబడి ఇతర ప్రాంతాలకు వెళ్లి రావడమనేది వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారం. వ్యాపారానికి కూడా ఇబ్బంది. దీంతో ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని భావిస్తున్నది. యూట్యూబ్ ఛానెల్ ప్రారంభానికి కూడా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవి కనుక అందుబాటులోకి వస్తే.. సాధారణ మహిళలు సైతం ఇంటి దగ్గరే కూర్చుని సొంతంగా గాజులను డిజైన్ చేసుకోవచ్చు. స్వయం ఉపాధిని పొందవచ్చు. 'ఏ మహిళకైనా సంపాదనతో ఆత్మవిశ్వాసం వస్తుంది. ఆత్మగౌరవమూ పెరుగుతుంది. తోటి స్త్రీల కోసం నేను చేస్తున్న ప్రయత్నమూ అలాంటిదే' అంటుంది ఉజ్మా.

# పబీబెన్.కామ్




షార్క్ ట్యాంక్.. సోనీ లివ్‌లో టెలికాస్ట్ అవుతున్న ఓ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్. ఐఐటీలు, ఐఐఎమ్‌ల పట్టభద్రులు ఆ వేదిక మీద బిజినెస్ ఐడియాలను పంచుకుంటారు. తమ ప్రణాళికలు వివరిస్తారు. అంకెల మంత్రమేసి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తారు. పబీబెన్‌లాంటి మహిళలు అక్కడి దాకా రావడం అరుదు. పబీబెన్.. నిరక్షరాస్యురాలు. గుజరాత్, కచ్ ప్రాంతంలోని ఓ మారుమూల పల్లెలో పుట్టింది. పేదరికం మధ్య పెరిగింది. పశువులు మేపేందుకు వెళ్లేది. వెళ్తూ వెళ్తూ కాలక్షేపానికి ఎంబ్రాయిడరీ సామగ్రి తీసుకెళ్లేది. బట్టల మీదే కాదు, అలంకరణ వస్తువుల మీదా ముచ్చటగా ఎంబ్రాయిడరీ చేయగలదు తను. నీలేశ్ థాపర్ అనే వ్యాపారవేత్తకు పబీబెన్ పనితనం గురించి తెలిసింది. తనే చొరవ తీసుకుని ఆమెతో ఓ కంపెనీ పెట్టించాడు. ఇప్పుడు ఆ సంస్థలో యాభైమంది ఎంబ్రాయిడరీ నిపుణులు ఉన్నారు. షార్క్ ట్యాంక్ వేదికపై.. పబీబెన్ ఆలోచనలు నచ్చి యాభై లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారు ఓ ఇన్వెస్టర్. ప్రస్తుతం పబీబెన్.కామ్ వార్షిక టర్నోవర్ రూ. రెండు కోట్లు. 'సిగ్గు పడకండి. మొహమాటం వద్దు. భయపడొద్దు. మీ కలల్ని నిజం చేసుకోండి' అని తోటి మహిళలకు సలహా ఇస్తారు పబీబెన్.

# ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ ఎందుకొస్తుంది?

# ఇది అంత ప్రమాదమా?

**గర్భధారణ అనే ప్రక్రియ.. అండంతో శుక్రకణం కలిశాక, అది పిండంగా ఏర్పడ్డ సమయం నుంచి మొదలవుతుంది. అండంతో శుక్రకణం కలవడాన్ని 'ఫలదీకరణ' అంటారు. ఫలదీకరణ జరిగాక ఏర్పడ్డ పిండం గర్భసంచిలో పెరగాలి. కానీ, కొన్ని సందర్భాల్లో గర్భసంచిలో కాకుండా.. దాని పరిసరాల్లో పిండం పెరగడాన్ని 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ' అంటారు. అండాశయం (ఓవరీస్) నుంచి అండాన్ని గర్భసంచిలోకి వచ్చేలా తోడ్పడే ట్యూబ్స్‌ను 'ఫెలోపియన్ ట్యూబ్స్' అంటారు. కొన్ని సందర్భాల్లో పిండం గర్భసంచిలో బదులు ఈ ఫెలోపియన్ ట్యూబుల్లో పెరగడంతోపాటు ఒక్కోసారి అండాశయాల్లో (ఓవరీస్), కాస్తంత కిందికి వస్తే గర్భాశయ ముఖద్వారంలో.. ఒక్కోసారి కడుపులో కూడా పెరగవచ్చు. ఈ సమస్యనే 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ'గా వ్యవహరిస్తారు.**



ఇలాంటి సందర్భాల్లో సాధారణ గర్భధారణలోలా పిండం ఏర్పడటం, ఆ తర్వాత అది శిశువుగా రూపొందే ప్రక్రియ జరగదు. ఫలితంగా ఆ పిండంలో మనుగడ కొరవడుతుంది. అంతేకాదు.. ఒక్కోసారి అరుదుగా తల్లిలో రక్తస్రావానికి కారణమై, ఆమెకు కూడా ముప్పు తెచ్చిపెడుతుంది.

**లక్షణాలు :**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో మొదట్లో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. అయితే కొంతమందిలో గర్భధారణలో కనిపించినట్టే పీరియడ్స్ ఆగిపోవడం, వికారం, వాంతులు కనిపిస్తాయి. అంతేకాదు.. మామూలుగా తమకు తాముగా చేసుకునే ప్రెగ్నెన్సీ పరీక్షల్లోనూ ఫలితాలు 'పాజిటివ్' అని వస్తాయి. అయితే, మామూలుగా పిండం ఎదుగుదల గర్భసంచిలో మాత్రమే ఉంటుంది. కానీ, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో పిండం ఎక్కడో గర్భసంచి బయట ఏర్పడుతుంది. కాబట్టి, పిండం ఎదుగుదల నార్మల్‌గా ఉండదు.

ఎప్పుడు అనుమానించాలి? డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలి అంటే?

- ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించడానికి తోడ్పడే కొన్ని లక్షణాలు ఇలా వ్యక్తమవుతాయి.
- తొలిదశల్లో యోని నుంచి రక్తస్రావం కావడం, పొత్తికడుపులో నొప్పి రావడం ద్వారా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించాలి.
- తల తేలికైపోయిన ఫీలింగ్‌తోపాటు స్పృహ తప్పవచ్చు.
- భుజం నొప్పి కూడా కనిపించవచ్చు.
- ఈ లక్షణాలు కనిపిస్తే తక్షణం డాక్టర్‌ను కలవాలి.

**ఎవరెవరిలో ముప్పు ఉంటుందంటే?**

- మొదట ఒకసారి ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వచ్చి ఉన్నవాళ్లలో మరోసారి కూడా వచ్చే అవకాశముంది.
- జీవిత భాగస్వామి నుంచి గనేరియా, క్లమీడియా వంటి కొన్ని లైంగిక సంబంధిత ఇన్ఫెక్షన్లు సోకిన మహిళల్లో ఈ ముప్పు కనిపించవచ్చు.
- సంతాన సాఫల్యత కోసం చికిత్సలు తీసుకుంటున్నవారిలో.
- ఫెలోపియన్ ట్యూబుల్లో లోపాలుండి, వాటిని సరిదిద్దేందుకు శస్త్రచికిత్స తీసుకున్నవారిలో.
- పొగతాగే అలవాటు ఉన్న మహిళల్లో ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీకి అవకాశాలు ఎక్కువ.

**ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ కాంప్లికేషన్లు**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ చాలావరకు ఫెలోపియన్ ట్యూబుల్లో పెరుగుతుంది. ఆ పెరుగుదలకు తగినట్లుగా సాగలేక ట్యూబులు గాయపడవచ్చు. ఫలితంగా గాయపడ్డ ట్యూబుల్లోంచి తీవ్రమైన రక్తస్రావం అవుతుంది. ఇలా ఆగకుండా అయ్యే రక్తస్రావంతో ఒక్కోసారి తల్లి ప్రాణానికే ముప్పు రావచ్చు.

**నివారణ**

- పొగతాగే అలవాటుకు పూర్తిగా దూరంగా ఉండటం. ఇది ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ నివారణకే కాదు.. అనేక ఇతర అనారోగ్యాలనూ నివారిస్తుంది.
- లైంగిక సంబంధాల వల్ల సంక్రమించే వ్యాధులను నిర్ధారించడం
- ముందస్తుగా చేసే నిర్ధారణ మరియు చికిత్స ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో చాలా ముఖ్యం.

# సక్సెస్ లోడింగ్!





తయారీ రంగంలో ఇప్పటికీ పురుషులదే పెత్తనం. అందులోనూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో మగవారిదే ఆధిపత్యం. ఈ రెండు పరిమితులనూ అధిగమించి.. అమెరికా మాన్యుఫ్యాక్చరింగ్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాన్ని అందుకున్నారు రష్మి వడ్లకొండ.

మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీలో మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించే రోజు ఎంతో దూరం లేదంటారు రష్మి వడ్లకొండ. ఈ యువతి వృత్తిరీత్యా మెకానికల్ ఇంజినీర్. ఉత్పాదక రంగంలో తమదైన ప్రతిభ కనబరుస్తూ.. నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోస్తున్న మహిళలకు అమెరికాలోని ద మాన్యుఫ్యాక్చరింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏటా 'ఉమెన్ మేక్' అవార్డులను అందజేస్తుంది. తాజాగా ఐర్లాండ్ వేదికగా జరిగిన సదస్సులో ఈ ఏడాదికిగాను ఆ పురస్కారం సాధించి ఎమర్జింగ్ లీడర్‌గా నిలిచారు రష్మి.

ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ కేంద్రంగా పనిచేస్తున్న ట్రేన్ టెక్నాలజీస్‌లో రష్మి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్రీడీ ప్రింటింగ్‌లో ఆ సంస్థకు తను సాంకేతిక సలహాదారు. దాంతోపాటే, క్యాంపస్ నుంచి అప్పుడే బయటికొచ్చిన యువ ఇంజినీర్లకూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఉమెన్ ఇన్ మాన్యుఫ్యాక్చరింగ్ (డబ్ల్యూఐఎమ్) అసోసియేషన్ సౌత్ కరోలినా చాప్టర్‌కు వైస్ చైర్‌గానూ వ్యవహరిస్తున్నారు. ఇంటర్నల్ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా.. ఈ రంగంలోకి వచ్చే మహిళలను ప్రోత్సహిస్తున్నారు. పట్టుదలతో పనిచేస్తే పురుషులతో పోటీపడటం అసాధ్యం కాదని భరోసా ఇస్తారామె. రష్మి నాయకత్వ ప్రతిభను ట్రేన్ టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైరీడ్ మాగ్ననెర్ కొనియాడారు కూడా.

**పక్కా హైదరాబాదీ**

రష్మి నేపథ్యమంతా హైదరాబాద్ చుట్టూనే తిరుగుతుంది. ఇక్కడే పుట్టి పెరిగారామె. ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ చేశారు. కొంతకాలం క్యాంపస్‌లోనే రీసెర్చ్ అసిస్టెంట్‌గా చేశారు. తర్వాత సైయెంట్ టెక్నాలజీస్‌లో ఏడాదిపాటు ఉద్యోగం చేశారు. అనంతరం అమెరికా వెళ్లి నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీలో ఎంఎస్ చదివారు. 'ఓ కొత్త వస్తువుకు రూపం ఇవ్వడం అనేది.. ఓ జీవికి ప్రాణం పోసినంత గొప్ప పని. బాల్యం నుంచీ నన్ను కొత్తకొత్త ఆవిష్కరణలు ఆకట్టుకునేవి. భిన్నంగా ఆలోచించేలా ప్రేరేపించేవి. వైద్యం, సాహిత్యం, రాజకీయం.. ఇలా అన్ని రంగాల్లో మహిళలు రోల్ మోడల్‌గా ఉన్నారే? ఇక్కడ మాత్రం ఎందుకులేరనే ప్రశ్న వెంటాడేది. అదే నాతో మెకానికల్ ఇంజినీరింగ్ వైపు అడుగులు వేయించింది' అంటారు రష్మి.కూతురి తపనను కన్నవారూ అర్థం చేసుకున్నారు. తమవంతుగా ప్రోత్సహించారు. సివిల్, మెకానికల్, ట్రిపుల్-ఈ వంటి కోర్సులలో యువతులకు పెద్దగా ప్రాధాన్యం ఉండదు. తను చదువుకునే రోజుల్లోనూ అంతే. క్లాస్‌రూమ్‌లో అమ్మాయిల సంఖ్య పదిహేను లోపే. మాస్టర్స్ చదువుతున్న రోజుల్లోనూ అదే పరిస్థితి. పదిమంది విద్యార్థులు ఉంటే.. తానొక్కతే అమ్మాయి. అసలే క్లిష్టమైన సబ్జెక్ట్, దానికితోడు ఒంటరిననే భావన. అన్నీ వదిలేసి ఇంటికి రావాలనే ఆలోచన వచ్చేదట. అదీ తాత్కాలికమే. అంతలోనే గుండెనిండా ఆత్మవిశ్వాసం నింపుకొనేవారామె. మెటల్ ఎడెటివ్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో లోతైన అధ్యయనం చేశారు.మాస్టర్స్ తర్వాత ట్రేన్ టెక్నాలజీస్‌లో ఉద్యోగం రష్మి జీవితంలో ఓ మలుపు. ఓ మామూలు ఇంజినీర్‌గా కెరీర్ ప్రారంభించి.. కంపెనీకి అవసరమైన సాంకేతికతను అందించే స్థాయికి చేరుకున్నారు.

# పాదాల్లో పగుళ్లు వేధిస్తున్నాయా.. అయితే

# ఈ చిట్కాలు మీ కోసమే



అందంగా కనిపించడం కోసం చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మెరిసే చర్మం కోసం క్రీములు, లోషన్‌లు రుద్దుతుంటారు. హెయిర్ కటింగ్‌లో, వస్త్రధారణలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ పాదాల సంరక్షణను మాత్రం గాలికి వదిలేస్తుంటారు. కానీ, సుతిమెత్తగా ఉండాల్సిన పాదాలలో పగుళ్లు వస్తే తీవ్రంగా బాధిస్తాయి. అయితే, కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. మరి ఆ చిట్కాలు ఏంటో చూద్దామా..?

**పాద సంరక్షణకు చిట్కాలు..**

1. నోటి శుభ్రత కోసం ఉపయోగించే మౌత్‌వాష్ పౌడర్ చర్మానికి తేమను అందిస్తుంది. ఒక వెడల్పాటి బకెట్‌లో కొంచెం మౌత్‌వాష్ పౌడర్, నీళ్లు కలిపి అందులో పాదాలను 15 నిమిషాలపాటు ఉంచాలి. తర్వాత వేరే నీళ్లతో పాదాలను శుభ్రం చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

2. యాంటీ మైక్రోబయల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న తేనె పగిలిన పాదాలకు చక్కని మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. పాదాలకు పగుళ్లు ఉన్నచోట కొద్దిగా తేనె రాసుకొని అరగంట తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తే పాదాలకు నిగారింపు వస్తుంది. 3. కొబ్బరి నూనె కూడా పొడి చర్మానికి తేమను అందించి తాజాగా మారుస్తుంది. రాత్రిపూట నిద్రపోయే ముందు పాదాలకు కొబ్బరి నూనె రాసుకుంటే పగుళ్ల బాధ తగ్గుతుంది.

4. సాధారణంగా ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల కూడా పాదాల్లో పగుళ్లు వస్తాయి. అలాంటప్పుడు వెనిగర్ కలిపిన నీటిలో పాదాలను కొద్దిసేపు ఉంచితే పగుళ్లు తగ్గి ఉపశమనం లభిస్తుంది. 5. అదేవిధంగా పగిలిన పాదాలకు ఓట్‌మీల్, పాల మిశ్రమం కూడా మంచి ఔషధంగా పనిచేస్తుంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS
AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA